## పట్టుబడిన వాహనాలకు నేడు వేలం పాట

కుత్బుల్లాపూర్,నవంబర్22: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా లిక్కర్‌ను రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలకు నేడు వేలం పాటను నిర్వహించనున్నట్లు కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ విభాగం ఎస్‌హెచ్‌ఓ యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అశోకా లేలాండ్ కంట్టైనర్‌కు రూ.19 లక్షల 15 వేలు, హ్యుందాయ్ కారు 4 లక్షల 10 వేల వేలం పాట ధరను నిర్ణయించిన్నట్లు తెలిపారు. ఘట్‌కేసర్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వేలం పాటను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ఈ వేలం పాటకు హాజరుకావాలని పేర్కొన్నారు.


బోనాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మహిళలు


ఎమ్మెల్యే వివేకానంద్ ప్రచారానికి హాజరైన ప్రజలు, బోనాలతో వచ్చిన మహిళలు

# హైదరాబాద్‌లో ఉన్న వాళ్లంతా తెలంగాణ బిడ్డలే..

- ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్
- నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీల్లో విస్తృత ప్రచారం


దుండిగల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్,నవంబర్22: హైదరాబాద్ మహానగరంలో ఉన్న వాళ్లంతా తెలంగాణ బిడ్డలేనని, ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావులేదని, అందరం కలిసికట్టుగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లాబీఆర్ఎస్ అధ్యక్షుడు, నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ.వివేకానంద్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సప్తపది గార్డెన్స్‌లో నిర్వహించిన 'కమ్మ సంఘం ఆత్మీయ సమ్మేళనం' కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. అన్నదమ్ముళ్ల మాదిరిగా కలిసిమెలిసి ఉంటున్న మనమధ్యన విభేదాలు సృష్టించేందుకు కొందరు చిల్లరగాండ్లు ప్రయత్నిస్తున్నారన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజలకు కనిపించే అటువంటి పగటివేషగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందాలంటే ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటు వేసి అఖండమెజార్టీని అందజేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, మాజీ సర్పంచ్‌లు, నేతలు, కమ్మకులస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ హయాంలోనే బాచుపల్లి అభివృద్ధి..**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే బాచుపల్లి శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ.వివేకానంద్ అన్నారు. బాచుపల్లిదేవి హోమ్స్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొన్నారు. గడిచిన తొమ్మిదిన్నరేండ్ల కాలంలో బాచుపల్లిని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ప్రధానంగా రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌రద్దీని నియంత్రించేందుకు ఫ్లైఓవర్ల నిర్మాణంతో పాటు రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. కారుగర్తుకు ఓటు వేసి అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. ప్రజాప్రతినిధులు, నేతలతో పాటు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

**ప్రజాసంక్షేమం కోసం ఆలోచించే నాయకుడు కేసీఆర్...**

ప్రజాసంక్షేమం కోసం ఆలోచించే ఏకైక నాయకుడు కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 3, 4, 5 వార్డులతో పాటు 27, 28వ వార్డులని గాగిల్లాపూర్,చర్చిగాగిల్లాపూర్, చైతన్యకాలనీ, సర్వేనంబర్ 214, తండా-1,2, దుండిగల్, నాగులూరులల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలను బలోపేతం చేయడం ద్వారా వేగంగా అభివృద్ధి చేయొచ్చనే ఉద్దేశ్యంతో తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అంతకుముందు అమ్మవారిగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దసంఖ్యలో మహిళలు బోనాలతో తరలివచ్చి ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ, దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మద్దికుంట సంజీవరెడ్డితో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


కమ్మసంఘం ఆత్మీయసమ్మేళనంలో పాల్గొని ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, చిత్రంలో ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

# ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌కు మద్దతుగా..


ఎమ్మెల్యే వివేకానంద్‌ను సత్కరిస్తున్న కుత్బుల్లాపూర్ గార్మెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు

దుండిగల్,నవంబర్22: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌నే మరోసారి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని కట్టబెట్టాలని పలువురు బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు.ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో బీఆర్ఎస్ శ్రేణులు తమ ప్రచారానికి మరింత పదును పెంచారు. గులాబీసైన్యంగా మారి ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. పనిచేసే నాయకుడు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేవాడు, విద్యావంతుడైన కేపీ.వివేకానంద్‌కు మద్దతు పలికి అఖండమెజార్టీని కట్టబెడుదామని ప్రజలను కోరుతున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను జోడెద్దుబండిలా పరిగెత్తిస్తున్న సీఎం కేసీఆర్‌ను మరో సారి సీఎం పీఠంపై కూర్చోబెట్టి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకుతీసుకువెళుదామని చైతన్య పరుస్తున్నారు. పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని, అంతకు ముందున్న పరిస్థితులను బేరీజు వేసుకుని పనిచేసే పార్టీకే పట్టం కట్టాలన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఓట్ల సమయంలో మాత్రమే ప్రజల్లోకి వచ్చే విపక్షపార్టీల నేతల మాటలు నమ్మొద్దని, వారి మాయలో పడితే మోసపోవడంతో పాటు గోసపడతామన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ఈవీఎంలో 3 నెంబర్‌లో ఉన్న కేపీ.వివేకానంద్ కారుగుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ విజయాన్ని అందిద్దామన్నారు.


బాచుపల్లి శ్రీ హోమ్స్ కాలనీలో తనకూతురితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి

**అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి..**

-రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమపథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటు వేయాలని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేపీ.వివేకానంద్ అన్నారు. గాజులరామారం సర్కిల్, సూరారంలోని భీమాగార్డెన్‌లో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు వారాల వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన 'కుత్బుల్లాపూర్ గార్మెంట్స్ అసోసియేషన్' వనభోజన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో కుత్బుల్లాపూర్‌ను వేలకోట్ల నిధులతో అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశంలో తెలంగాణ అగ్రపథంలో దూసుకువెళుతున్నదన్నారు. కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, గార్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మునేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నేతలు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కుమార్, ప్రధానకార్యదర్శి అంజీయాదవ్‌తో పాటు గార్మెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.


సుభాశ్‌నగర్ డివిజన్ ఫేజ్-1లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్ తదితరులు


నిజాంపేట్ రాజీవ్‌గృహకల్పలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు


చింతల్ డివిజన్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మహ్మద్ మక్సూద్ అలీ తదితరులు